# బీసీ బిడ్డను గెలిపించుకుందాం..

- మంథని నియోజకవర్గంలో 27 బ్రిడ్జిలు కట్టించిన ఘనత పుట్ట మధూకర్‌దే
- బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకే యాదవ్

కమాన్‌పూర్, నవంబర్ 23: మంథని అసెంబ్లీ బరిలో నిల్చున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, బీసీ బిడ్డ పుట్ట మధూకర్‌ను గెలిపించుకుందామని బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకే యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం కమాన్ పూర్ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మంథని నియోజక వర్గాన్ని అగ్రవర్ణాలే ఏలుతున్నాయన్నారు. ఈ నియోజక వర్గంలో 65 శాతం జనాభా ఉన్న బీసీలకు ఇక్కడ రాజ్యాధికారం దక్కకుండా వారే ఆధిపత్యం చెలాయిస్తున్నారన్నారు. నియోజక వర్గం ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటి వరకు ఇక్కడ 2014లో మాత్రమే బీసీ వర్గానికి చెందిన పుట్ట మధు ఎమ్మెల్యేగా గెలిచాడన్నారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో మంథని గడ్డపై పుట్ట మధును గెలిపించుకుంటేనే మన ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకున్నవాళ్లమవుతామన్నారు. పుట్ట మధు ఎమ్మెల్యేగా ఉన్న నాలుగేళ్లలో 27 బ్రిడ్జిలు కట్టించారని గుర్తు చేశారు. తూర్పు ప్రాంతంలో రింగ్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసిన ఘనత పుట్ట మధుకే దక్కుతుందన్నారు. మరోసారి ఎమ్మెల్యేగా గెలిస్తే మన మంథని నియోజకవర్గం ప్రగతి పథంలో దూసుకెళ్తుందన్నారు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికి తన తల్లి పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి 250 పేదింటి ఆడబిడ్డల వివాహాలు, కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పల్లెల్లో ఆపదలో ఉండే వారకి వైద్య సౌకర్యం కోసం అంబులెన్స్‌లు, వైకుంఠ రథాలు ఏర్పాటు చేశారని వివరించారు.గెలుపు, ఓటమితో సంబంధం లేకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని, ప్రజల కష్ట సుఖాల్లో తోడుంటున్నారని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, బీసీ సంఘాల జేఏసీ అధ్యక్షుడు పిల్లి చంద్ర శేఖర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు విజ్జగిరి సమ్మయ్య, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి, బీసీ, ఎస్సీ సంఘాల ప్రజాప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కమాన్‌పూర్: మాట్లాడుతున్న బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు

### పుట్ట మధూకర్‌కే సమాజ్ వాది మద్దతు

మంథని, నవంబర్ 23: బీసీ బిడ్డ పుట్ట మధూకర్‌కే సమాజ్‌వాది పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారం తిరుపతియాదవ్ ప్రకటించారు. మంథని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఆయన మాట్లాడారు. దేశంలో అనేక సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీలు బలహీన వర్గాలను తప్పుడు వాగ్ధానాలతో మోసం చేస్తూ వస్తున్నాయని మండి పడ్డారు. తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు సింహాద్రి సూచనల మేరకు మంథనిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో ఎక్కడా లేని విధంగా బీపీ మండల విగ్రహాన్ని మంథనిలో ఏర్పాటు చేసిన ఘనత జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కే దక్కుతుందని కొనియాడారు. పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ నాయక త్వంలోనే బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుంద న్నారు. ఇక్కడ పెద్దపల్లి మండల అధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్, జూలపల్లి మండలాధ్యక్షుడు మారం వెంకటరమణ, ఎండీ సర్వర్ తదితరులు పాల్గొన్నారు.




మంథని : మాట్లాడుతున్న సమాజ్‌వాది పార్టీ నాయకులు




కమాన్‌పూర్ : ఈవీఎం నమూనాతో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# పుట్ట మధును గెలిపించాలని ప్రచారం

కమాన్‌పూర్, నవంబర్ 23: మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు గురువవారం ప్రచారం చేశారు. మండలంలోని జూలపల్లి, నాగారంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పాటు సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. మళ్లీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, గ్రామ శాఖ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రామగిరి నవంబర్ 23 : మంథని ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను గెలిపించాలని కల్వచర్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు ఈవీఎం నమూనను చూపిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బొంకూరి పోశం, రేండ్ల అశోక్, సైండ్ల తిరుపతి, కొలిపాక సత్తయ్య, రేండ్ల కుమారస్వామి, వీరు కుమార్, కుడిది వేణు, జాపతి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



రామగిరి : ప్రచారం చేస్తున్న నాయకులు

### ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులు

మంథని, నవంబర్: మంథని నియోజక వర్గంలోని 10 మండలాల్లో 95 మంది వృద్ధులు, దివ్యాంగులు గురువారం తమ ఓటు హక్కు వినియోగించుకున్నాని మంథని ఆర్వో హనుమానాయక్ తెలిపారు. కాగా మంథని నియోజక వర్గంలోని పది మండలాల్లో ఉన్న ఉన్న వృద్ధులు, దివ్యాంగులు పోస్టల్ బ్యాలెట్ కోసం 111 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 22,23న 65మంది వృద్ధులు, 37మంది దివ్యాంగులు, ఇతరులు 9మంది ఓటు హక్కు వినియోగంచుకునేందుకు అనుమతి వచ్చిందన్నారు. గురువారం 62 మంది వృద్ధులు, వికలాంగులు 33మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు వెల్లడించారు. అదే విధంగా ఎన్నికల విధుల్లో ఉన్న వారందరూ తమ ఓటు హక్కును ఫెసిలిటేసన్ సెంటర్‌లో వినియోగించుకోవాలని కోరారు.

**Format C-1**

(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases:**

*(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr)*

Name and address of Candidate : **PUTTA MADHUKAR**, H.No. 2-15/8B, Srirama Colony, Manthani, Dist: Peddapalli-505184

Name of the political party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

Name of the Election : TELANAGAN STATE LEGISLATIVE ASSEMBLY

Name of the Constituency : **24-MANTHANI**

**I, PUTTA MADHUKAR** a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending criminal Cases | | | Details about cases of conviction of Criminal Cases | |
|---|---|---|---|---|---|
| | Name of court | Case No. and Status of Case | Section (s) of Acts concerned and brief description of offence (s) | Name of the Court & date (s) of Order (s) | Description of offence (s) & Punishment imposed. |
| 1 | Charge sheet Not yet filed | FIR No. 131/2023 P.S Advai Mutharam Dt. Bhupalapally | 171G, 188, 505, 504 R/W 34 IPC And Sec. 123(3A) and 125 of RP Act, A complaint was filed before Returning officer 24-Manthani Assembly Constuency by a congres party member and on the recommendation of RO-Manthani, the present case was registered on the allegation of violation of Model code of conduct of Election | NIL | NIL |

In the case of election to Council of states or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituence.